## హెచ్.ఐ.వి. నిర్మూలనలో యువత పాత్ర కీలకం...

- జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. బి. కళావతి బాయి
- ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహణ




5


# కెరటం న్యూస్

( సామాన్యుడి ఆయుధం )

సోమవారం 02 డిసెంబర్ 2024 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ


## అతి త్వరలోనే పూర్వ వీఆర్వోలకు

# శుభవార్త అందిస్తాం...

- వీఆర్వోల సమస్యలన్నీ సీఎంకు వివరిస్తా...
- గ్రామస్థాయిలో వీఆర్వోల పాత్ర వెలకట్టలేనిది...
- తెలంగాణ పూర్వ వీఆర్వోల సంక్షేమ సంఘం ఆత్మీయ సమావేశంలో తెలంగాణ ఉద్యోగ జేసీసీ చైర్మన్ వి. లచ్చిరెడ్డి
- వీఆర్వోలు ఉన్నట్టయితే లగచర్ల ఘటనకు ఆస్కారం ఉండేది కాదు
- తెలంగాణ తహసీల్దార్ల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు సింగారం రాములు
- వీఆర్వోలకు పూర్వవైభవం వస్తుంది
- తెలంగాణ తాసిల్దారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ పాక
- మీ పోరాటం వృధా కాదు...
- విఆర్వోలను ప్రశంసించిన తెలంగాణ తాసిల్దారుల అసోసియేషన్ పూల్ సింగ్ చౌహాన్..
- విఆర్ఓ రద్దు రోజు నిజంగా ఒక బ్లాక్ డే....
- తెలంగాణ తహసిల్దార్ల అసోసియేషన్ మహిళా అధ్యక్షురాలు పాడపంగి రాధ
- గరికె ఉపేంద్ర రావు ఆధ్వర్యంలో విజయవంతమైన పూర్వ విఆర్ఓల సంక్షేమ సంఘం రాష్ట్ర ఆత్మీయ సమ్మేళనం
- వేలాదిగా తరలివచ్చిన పూర్వ వీఆర్వోలు

3








## రాష్ట్రం తెచ్చుకుంది రైతుల కళ్లలో ఆనందం చూసేందుకే...

- ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

2

## ఆటలను బహుమతుల కోసం కాకుండా ఇష్టంతో ఆడుకుంటాం...

- సంపూర్ణ ఆరోగ్యమే మహాభాగ్యం
- 2కే రన్ లో ఉత్సాహంగా పాల్గొన్న కలెక్టర్ జితేష్ వి.పాటిల్..



2

### గురుకులాలా పై బీఆర్ఎస్ ది కపట ప్రేమ

- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దుర్గా ప్రసాద్



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

గురుకులాల పై బీ ఆర్ ఎస్ చూపిస్తుంది కపట ప్రేమ మాత్రమే అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దుర్గా ప్రసాద్ ఎద్దేవా చేశారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవ రెడ్డి భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... వంకెడ్ మండలం ఆశ్రమ పాఠశాలలో చిన్నారి మరణించడం చాలా బాధాకరం వారి మరణం పట్ల ప్రగాఢ విచారం వ్యక్తం చేశారు. గురుకులాలపై బీఆర్ఎస్ ది ధృతరాష్ట్ర ప్రేమనే. అంటే అది ముమ్మాటికి గుడ్డి ప్రేమనే తెరాస నాయకులు శవాలపై రాజకీయాలు చేస్తున్నారు గురుకుల పాఠశాల నందు ఒక విద్యార్థిని ఫుడ్ పాయిజన్ ద్వారా మరణించింది సంబంధిత అధికారులను కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవడం జరిగింది.. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముఖ్యమంత్రి ఉపముఖ్యమంత్రి మరియు మంత్రిమండలి ఎమ్మెల్యే అక్కడ జరిగిన విషయంపై పర్యవేక్షణ చేస్తూ ఇంకోసారి అలాంటి తప్పు జరగకుండా చూడాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు . తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల పక్షాన అనేక సంక్షేమ పథకాలు తీసుకొస్తూ వారికి అన్ని విధాలుగా తోడు ఉంటున్న ఈ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నాయకులు వారి ప్రభుత్వం కోల్పోయిన దగ్గర్నుంచి మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నారు వారికి ఆనాడు చిత్తశుద్ధి ఉంటే ఈనాడు ఇలాంటి ఘటనలు జరగకుండా ఉండేవి గతంలోని మీ పార్టీలో ఉన్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గారు గురుకులాల సెక్రటరీగా బాధ్యతలు నిర్వహించారు నియమించిన కాంట్రాక్టర్లు సోమరిపోతు అధికారులు వారి నిర్లక్ష్యం ద్వారా ఈరోజు ఘటన జరిగింది దాన్ని సరిదిద్దుకొని మా ప్రభుత్వ ముందుకు నడుస్తుంది ఎన్నో తప్పులు చేసిన మీ గత ప్రభుత్వం ఈరోజు తెలంగాణ ప్రజలకు శాపంగా మారిందని తెలియజేస్తున్నాను.గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో పేపర్ లీకేజీలు నిరుద్యోగుల బలిదానాలు చూశామనీ కానీ నేడు ప్రజా ప్రభుత్వంలో ఎటువంటి అక్రమాలకు తావులేకుండా ఉద్యోగ నియామకాలు చేపడుతున్నామని అన్నారు. మా ప్రభుత్వంపై మా మంత్రి మండలి పై బురదజల్లే ప్రయత్నం చేస్తే కాంగ్రెస్ పార్టీ కార్యకర్త చేతులు ముడుచుకొని కూర్చోరని మీకు తగిన బుద్ధి చెప్పడానికి మేము ఎప్పుడు సిద్ధంగానే ఉన్నామని మీ వక్రబుద్ధిని మానుకొని అసలైన ప్రజా సమస్యలపై ప్రభుత్వ దృష్టికి తీసుకురండి లేనియెడల బీఆర్ఎస్ నాయకులకు తగిన బుద్ధి చెప్పడానికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎప్పుడు సిద్ధంగానే ఉంటుందని హెచ్చరించినారు.

# రాష్ట్రం తెచ్చుకుంది రైతుల కళ్లలో ఆనందం చూసేందుకే...

- ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

మాది ప్రజల ప్రభుత్వం 'స్వతంత్ర భారత చరిత్రలో ఏ రాష్ట్రంలోనూ ఇంత భారీగా ఒకేసారి రూ.2 లక్షలలోపు పంట రుణాల మాఫీ చేయలేదు.. రేషన్‌కార్డు లేకనో, ఆధార్ వివరాలు సరిపోలకనో కొద్ది మందికి రుణమాఫీ కాకపోతే ఇంటింటికి వెళ్లి లెక్కలు తీశాం. మిగిలిన 3.20 లక్షల మంది రైతుల రుణమాఫీకి ఈరోజు రూ.3 వేల కోట్ల చెక్కు ఇచ్చాం. ప్రజల కోసం నిబద్ధతతో పనిచేసే ప్రభుత్వం మాది' అని ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క అన్నారు. మహబూబ్ నగర్‌లో శనివారం నిర్వహించిన రైతు పండగ సభలో ఆయన మాట్లాడారు. "ఈ రైతు పండగ సభ చూస్తుంటే నిజంగా సంక్రాంతిలా పెద్ద పండగలా ఉంది. ఇందిరమ్మ రాజ్యం వచ్చిన తరవాత గత సంవత్సర కాలంలోనే తీసుకున్న అనేక నిర్ణయాలు ఈ పండగకు కారణం. రైతుల కళ్లలో ఆనందం చూడటా నికి రాష్ట్రం తెచ్చుకున్నాం. పదేళ్ల పాలనలో భారాస రైతులకు చేసిందేమీ లేదు. ఇక్కడున్న కృష్ణా జలాలను పాలమూరు, నల్గొండ, ఇతర జిల్లాలకు ఇవ్వడానికి పెండింగులో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తిచేయడానికి



నిధులు ఇస్తూ క్రమం తప్పకుండా సమీక్షలు చేస్తున్నాం. కల్వకుర్తి, భీమా, కోయిల్‌సాగర్ వంటి ప్రాజెక్టులన్నీ కాంగ్రెస్ హయాంలోనే కట్టాం. భారాస పాలనలో కొత్తగా ఏమీ చేయకపోగా పాలమూరును ఎండబెట్టి ఎడారిలా మార్చారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుని సమీక్షించి ప్రతి నెలా బిల్లులు ఇస్తాం అని మేం చెపితే ఈరోజు పనులు జరుగుతున్నాయి.

**కాళేశ్వరం నీరు రాకున్నా..**

రాష్ట్రాన్ని తాకట్టుపెట్టి కాళేశ్వరం ప్రాజెక్టును భారాస పాలనలో కడితే మేడిగడ్డ కుంగిపోయింది. కేసీఆర్ రూ.లక్ష కోట్లు పోసి కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు పనిచేయకపోయినా అందులో నుంచి చుక్కనీరు తీసుకోకపోయినా పకడ్బందీ ప్రణాళికతో పాత ప్రాజెక్టుల నుంచి నీరును మేం ఇవ్వడంతో 66.77 లక్షల ఎకరాల్లో రైతులు వరి సాగుచేసి రికార్డు స్థాయిలో 153 లక్షల టన్నుల ధాన్యం ఉత్పత్తి చేశారు. ధాన్యం కొనుగోలు చేయడం లేదని భారాస నేతలు అంటున్నారు.. వేల కొనుగోలు కేంద్రాలు తెరిచి ధాన్యం కొని వారం వ్యవధిలోనే రైతుల ఖాతాల్లో సొమ్ము జమచేస్తున్నాం. భారాస తొలి విడత పాలనలో రూ.లక్ష రుణమాఫీ నాలుగు విడతలుగా జమచేయడం వల్ల వడ్డీలకే సరిపోయింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరవాత ఇచ్చిన మాట ప్రకారం రూ.18 వేల కోట్లు ఇచ్చి రూ.2 లక్షల లోపు రుణం ఉన్నవారికి మాఫీ చేశాం. ఇక్కడ రైతులు పండగ చేసుకుంటున్నారు. మీరు ఏడుస్తూనే ఉండండి. పంట నష్టపోతే భారాస పాలనలో పరిహారమే ఇవ్వలేదు. మా హయాంలో వరదలకు పంటలు నష్టపోతే రూ.100 కోట్లు పరిహారంగా ఇచ్చాం. దాదాపు 50 లక్షల మంది కర్షకుల జీవిత బీమా కోసం రూ.1,433 కోట్ల ప్రీమియం కట్టాం. భారాస పాలనలో వ్యవసాయానికి నిలిపివేసిన పలు రాయితీలను తిరిగి ఇవ్వడానికి రూ.73 కోట్లు బడ్జెట్‌లో కేటాయించాం. మహిళలకు ఐదేళ్లలో వడ్డీ లేకుండా రూ.లక్ష కోట్ల రుణాలను ఇప్పిస్తాం. సంపద సృష్టించి ప్రజలకు పంచడానికి పనిచేస్తున్నాం" అని భట్టి చెప్పారు.

# ఆటలను బహుమతుల కోసం కాకుండా ఇష్టంతో ఆడుకుంటాం...

- సంపూర్ణ ఆరోగ్యమే మహాభాగ్యం
- 2కే రన్ లో ఉత్సాహంగా పాల్గొన్న

**కలెక్టర్ జితేష్ వి.పాటిల్..**

**కొత్తగూడెం బ్యూరో, కెరటం న్యూస్**

రాష్ట్ర ప్రభుత్వం ఏడాది కాలం పూర్తి చేసుకున్న నేపథ్యంలో డిసెంబర్ 1 నుంచి 9 వరకు నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల సంబరాల సందర్భంగా మొదటి రోజు ఆదివారం (డిసెంబర్ 1న) కొత్తగూడెంలోని ఇల్లందు క్రాస్ రోడ్ నుంచి రామచంద్ర డిగ్రీ కళాశాల వరకు జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 2కే రన్ ను జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ పచ్చజెండా ఊపి ప్రారంభించారు. ఉత్సాహంగా సాగిన 2కే రన్ లో కలెక్టర్, వివిధ శాఖలకు చెందిన అధికారులు,




నాయకులు, విద్యార్థులు, వాకర్స్, యువకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్‌మాట్లాడుతూ.. ఆటలను ఏదో బహుమతులు కోసమని కాకుండా మనం ఎంతో ఇష్టంతో ఆడుకుంటా మని అన్నారు. నాకు బాల్యంలో ఆటల పట్ల అమితాసక్తి ఉండేదని చెప్పారు. ప్రజలకు, యువకులు, విద్యార్థులకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించేందుకే ఈ 2కే రన్ కార్యక్రమాన్ని నిర్వహించామని పేర్కొన్నారు. ఆరోగ్యం విషయంలో ప్రతి ఒక్కరూ ప్రత్యేక దృష్టి సారించాలని, శ్రద్ధ వహించాలని, ఇలాంటి రన్స్ పెట్టడం వల్ల ముఖ్యంగా యువత, వయోవృద్ధుల కు అత్యంత సహాయకరంగా ఉంటుందనన్నారు .ప్రతి ఒక్కరికి ఉదయం పూట నడక, రన్నింగ్ లాంటివి అవసరమని అన్నారు.. జిల్లాలో క్రీడల అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానని చెప్పారు. ఈ 2కే రన్ లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ జిల్లా కలెక్టర్ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో డీవైఎస్ఓ పరంధామ రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, నాగ సీతారాములు, వివిధ అసోసియేషన్ల సభ్యులు, యువత, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# అతి త్వరలోనే పూర్వ వీఆర్వోలకు శుభవార్త అందిస్తాం...

- వీఆర్వోల సమస్యలన్నీ సీఎంకు వివరిస్తా...
- గ్రామస్థాయిలో వీఆర్వోల పాత్ర వెలకట్టలేనిది...
- తెలంగాణ పూర్వ వీఆర్వోల సంక్షేమ సంఘం ఆత్మీయ సమావేశంలో తెలంగాణ ఉద్యోగ జేఏసీ చైర్మన్ వి. లచ్చిరెడ్డి
- వీఆర్వోలు ఉన్నట్టయితే లగచర్ల ఘటనకు ఆస్కారం ఉండేది కాదు
- తెలంగాణ తహసీల్దార్ల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు సింగారం రాములు
- వీఆర్వోలకు పూర్వవైభవం వస్తుంది
- తెలంగాణ తాసిల్దారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ పాక
- మీ పోరాటం వృధా కాదు...
- విఆర్వోలను ప్రశంసించిన తెలంగాణ తాసిల్దారుల అసోసియేషన్ పూల్ సింగ్ చౌహాన్..
- విఆర్ఓ రద్దు రోజు నిజంగా ఒక బ్లాక్ డే....
- తెలంగాణ తహసీల్దార్ల అసోసియేషన్ మహిళా అధ్యక్షురాలు పొడపంగి రాధ
- గరికె ఉపేంద్ర రావు ఆధ్వర్యంలో విజయవంతమైన పూర్వ విఆర్ఓల సంక్షేమ సంఘం రాష్ట్ర ఆత్మీయ సమ్మేళనం
- వేలాదిగా తరలివచ్చిన పూర్వ వీఆర్వోలు

హైదరాబాద్, బ్యూరో, కెరటం న్యూస్

అతి త్వరలోనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అనుమతితో పూర్వ వీఆర్వోలకు శుభవార్త అందిస్తామనీ, పూర్వ వీఆర్వోల సమస్యలన్నీ సీఎం రేవంత్ రెడ్డికి వివరిస్తానని తెలంగాణ ఉద్యోగ జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి అన్నారు. ఆదివారం హైదరాబాద్ మేడ్చల్ జిల్లా షామీర్‌పేట్ మండలం తూంకుంట గ్రామంలోని మొగుళ్ల వెంకటరెడ్డి ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ పూర్వ వీఆర్వోల సంక్షేమ సంఘం రాష్ట్ర ఆత్మీయ సమ్మేళనం రాష్ట్ర అధ్యక్షులు గరిక ఉపేంద్ర రావు ఆధ్వర్యంలో వేలాదిమంది పూర్వ విఆర్వోల సమక్షంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ ఉద్యోగ జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి మాట్లాడుతూ... గ్రామ స్థాయిలో వీఆర్వోల పాత్ర వెలకట్టలేనిదని అన్నారు. విజ్ఞానం కన్నా అనుభవం గొప్పదని లచ్చిరెడ్డి అన్నారు. వీఆర్వోలు గ్రామీణ ప్రాంతాల్లో రెవిన్యూ వ్యవస్థకు పట్టు కొమ్మలు గా ఉన్నారని పూర్వ విఆర్ఓల అవసరం నూతనంగా రాబోతున్న రెవెన్యూ చట్టానికి అత్యంత అవసరమని అన్నారు.ఈ విషయంపై తాను సీఎం రేవంత్ రెడ్డికి వివరించి రెవెన్యూ వ్యవస్థలో పూర్వ విఆర్వోలను కలుపుకుని వెళ్లేలా ప్రభుత్వానికి తెలియజేస్తానని లచ్చిరెడ్డి హామీ ఇచ్చారు. ప్రభుత్వం ఒక సమగ్రమైన విధానపరమైన నిర్ణయం తీసుకున్న తరువాత రెవిన్యూ వ్యవస్థ పునర్నిర్మాణంలో పూర్వ విఆర్వోలు భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. మీ సేవలు



ప్రభుత్వం మరిచిపోలేదని మీ అవసరం ఉందన్న విషయం ప్రభుత్వానికి తెలుసని మీకు త్వరలోనే ప్రభుత్వం నుండి శుభవార్త వస్తుందని ఎలాంటి ఆందోళన చెందవద్దని వేలాది మంది పూర్వ విఆర్వోలకు లచ్చిరెడ్డి పిలుపునిచ్చారు. పూర్వ వీఆర్వోలను కలుపుకొని తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద అసోసియేషన్ ను



నూతనంగా నిర్మిస్తామని ఆ సంఘం పేరు తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అని నామకరణం చేస్తామని వేలాది మంది పూర్వ వీఆర్వోల కరతాళ ధ్వనుల నడుమ తెలంగాణ ఉద్యోగ జేఏసీ







చైర్మన్ లచ్చిరెడ్డి ప్రకటించారు. తెలంగాణ తహసీల్దార్ల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు సింగారం రాములు మాట్లాడుతూ... ఇటీవల లగచర్లలో కలెక్టర్ పై జరిగిన దాడి అత్యంత బాధాకరమని అందుకు గ్రామీణ వ్యవస్థలో విఆర్వోలు లేకపోవడమే ప్రధాన కారణమని అన్నారు. వీఆర్వోలు ప్రధానమైన విధుల్లో భాగంగా గ్రామపంచాయతీలో అత్యంత కీలక సమాచారం చేరవేయడంలో భాగస్వాములు అవుతారని ప్రస్తుతం గ్రామాలలో విఆర్వోలు లేకపోవడం వల్లే లగచర్లలో కలెక్టర్ పై దాడి జరుగుతుందన్న ముందస్తు సమాచారం రాష్ట్ర ప్రభుత్వానికి లేదని గుర్తు చేశారు. తెలంగాణ తాసిల్దారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ పాక... మాట్లాడుతూ విఆర్ఓ లకు పూర్వవైభవం వస్తుందనీ, ఎలాంటి ఆందోళన చెందవద్దని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం పూర్వ విఆర్వోల విషయంలో తీవ్రంగా కసరత్తు చేస్తుందన్నారు. మీ అవసరం ప్రభుత్వానికి ఉందన్న చర్చ ప్రభుత్వంలో జరుగు



తుందన్నారు. తెలంగాణ తాసిల్దారుల అసోసియేషన్ సెక్రెటరీ జనరల్ పూల్ సింగ్ చౌహాన్.. మాట్లాడుతూ నాలుగేళ్లుగా విధి నిర్వహణలో మానసిక ఆందోళన అనుభవిస్తున్న పూర్వ వీఆర్వోల పోరాటం వృధా కాదన్నారు. ధైర్యంగా ఉండండి... ఇదే పోరాట స్ఫూర్తితో ముందుకు వెళ్ళండి... మీకు మేము అండగా ఉన్నామని పూల్ సింగ్ చౌహాన్ అన్నారు. ఇప్పటివరకు ఆత్మాభిమానం చంపుకొని బతికిన మీరు ఆత్మగౌరవంతో బతికే రోజులు ముందున్నాయని రేవంత్ రెడ్డి సర్కారు మీకు అండగా ఉంటుందని పూల్ సింగ్ చౌహాన్ అన్నారు. తెలంగాణ తహసీల్దార్ల అసోసియేషన్ మహిళా అధ్యక్షురాలు పొడపంగి రాధ మాట్లాడుతూ... గత



ప్రభుత్వం వీఆర్వోల వ్యవస్థను రద్దు చేసిన రోజు నిజంగా రెవెన్యూ వ్యవస్థలో ఒక బ్లాక్ డే అని అన్నారు. ఆ బ్లాక్ డే ను వైట్ డే గా మార్చేందుకు ప్రస్తుత ప్రభుత్వం మీకు అండగా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజా ప్రభుత్వంలోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, తదితర క్యాబినెట్ మంత్రులు పూర్వ విఆర్ఓలకు అండగా నిలిచేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. పూర్వ విఆర్వోలకు మంచి రోజులు వస్తాయని రాధ అన్నారు. గత ప్రభుత్వం రెవెన్యూలోని విఆర్వోలను హీనంగా చూసిందన్న భావన వీఆర్వోలలో నెలకొని ఉందని ఆమె అన్నారు. పూర్వ వీఆర్వోల ఆత్మీయ సమ్మేళనానికి సభాధ్యక్షత వహించిన గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్ర రావు మాట్లాడుతూ... తమను మాతృ సంస్థగా భావించే రెవెన్యూలో విలీనం చేసి ఆత్మ గౌరవాన్ని కాపాడాలని రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించారు. ఇష్టమైన శాఖ కాబట్టి కష్టాలైనా ఇష్టంగా భావించి ప్రభుత్వం కోసం, రెవెన్యూ వ్యవస్థ పునర్నిర్మాణంలో కష్టపడి పని చేస్తామని గరికె ఉపేంద్ర రావు హామీ ఇచ్చారు. కొన్నేళ్ల పాటు ఆత్మగౌరవం కోల్పోయి అవమానంగా జీవిస్తున్న పూర్వ విఆర్వోలకు తెలంగాణ ప్రభుత్వం అండగా నిలవాలని వేడుకున్నారు. గరికె ఉపేంద్ర రావు ఆధ్వర్యంలో విజయవంతమైన విఆర్ఓల సంక్షేమ సంఘం రాష్ట్ర ఆత్మీయ సమ్మేళనానికి రాష్ట్ర వ్యాప్తంగా పూర్వ వీఆర్వోలు భారీగా తరలివచ్చారు. వేలాదిగా తరలివచ్చిన పూర్వ విఆర్వోలతో సమావేశం ఘనంగా జరిగింది. తొలుత ఇటీవల చనిపోయిన పూర్వ విఆర్వోలకు, రెవిన్యూ ఉద్యోగులకు సంతాపం తెలిపిన అనంతరం గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గరిక ఉపేంద్ర రావు అధ్యక్షతన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల పూర్వ విఆర్వోలు సంఘం అధ్యక్ష కార్యదర్శులు పూర్వ విఆర్వోలు పాల్గొన్నారు.

## గౌడ సంఘం ఆధ్వర్యంలో వన సమారాధన...

- కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ బాలసాని




**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ముదిగొండ మండలం గంధసిరి గ్రామ గౌడ సంఘం ఆధ్వర్యం లో జరిగిన కార్తీక మాస వన సమారాధన కార్య క్రమంలో ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకు లు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణపాల్గొని ప్రసంగిస్తూ గౌడ కులస్తులు సమన్వయంతో ముందుకు వెళుతూ రాజకీయంగా ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షిం చారు. గౌడ కులస్తులకు ఏ సమస్య వచ్చినా వారికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు బాలసాని లక్ష్మీనారాయణని ఘనంగా సత్కరిం చారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు కత్తి నెహ్రూ గౌడ్ ,గౌడ సంఘం నాయకులు కోసూరి రమేష్ గౌడ్, బోడ పట్ల వెంకన్న గౌడ్, తొడుపు నూరి దానయ్య గౌడ్, కట్టెకోల వెంకన్న గౌడ్, దారగాని గోవిందరావు గౌడ్, పంది శ్రీనివాస్ గౌడ్, దారగాని సైదులు గౌడ్, బిచ్చాల బిక్షం గౌడ్, గడ్డం వెంకటేశ్వర్లు గౌడ్ తదితర సంఘం నాయకులు, కుల పెద్దలు, గౌడ సంఘం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందిన తర్వాత సమాజ సేవలో వుండాలి

- రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

తమ విధుల నుండి పదవి విరమణ పొందిన అనంతరం ప్రతి ఒక్కరూ సమాజ సేవలో గడపాలని డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచలోని ఎన్ ఎండీసీ ఉద్యోగి, 3 వార్డు గాంధీనగర్ నివాసి, ఐఎన్ టీయూసీ నాయకులు బానోత్ బాలూనాయక్ పదవి విరమణ సందర్భంగా కొత్వాల ఆయనను ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లా డుతూ సమాజసేవ ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. నిత్యం ప్రజలకు చేరువలో వుంటూ, ప్రజాసేవ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, కాంగ్రెస్ నాయకులు జాలే జానకిరెడ్డి, కోనేరు సత్యనారా యణ, నాయకులు జలీల్, మజీద్, కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, నూకల రంగారావు, బాలినేని నాగేశ్వరరావు, మాలోత్ కోటి నాయక్, చిన్న పండు పాల్గొన్నారు.

# విశ్వబ్రాహ్మణ వనసమారాదన మహోత్సవం విజయవంతం





**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఖమ్మం నగరంలో ఆదివారం రోజున విశ్వబ్రాహ్మణ వనసమారాదన కమిటీ ఆధ్వర్యంలో జరిగిన విశ్వబ్రాహ్మణ కార్తీక వనసమరాదన కార్యక్రమం అత్యంత ఆహ్లాదకర వాతావరణంలో వుత్సాహభరిత ంగా పొదిలి వెంకటేశ్వర్లు మామిడి తోటలో కనీవినీ ఎరగని రీతిలో మహిళల సాంప్రదా య పూజా కార్యక్రమాలతో సాంసృతిక , పిల్లల ఆటపాటలతో ఆనంద భరితంగా జరిగినది . మొదటగా విశ్వకర్మ జెండా ఆవిష్కరణ సంఘం రాష్ట్ర కార్యదర్శి చొల్లేటి కృష్ణమాచారి ఆవిష్కరించారు . గాయత్రి విశ్వకర్మ , శివ లింగానికి అర్చన పూజా కార్యక్రమం రాష్ట్ర అధ్యక్షులు వేములవాడ మదనమోహన్ మరియు హాజరైన విశ్వబ్రా హ్మణ దంపతులు నిర్వహించారు . ఈ సందర్భంగా నిర్వహించిన సభాకార్యక్రమా నికి సభాధ్యక్షులుగా వనసమరాదన కమిటీ చైర్మన్ విశ్వనాథుల పాపాచారి , కో చైర్మన్ విజయగిరి సదానంద చారి అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు . ప్రారంభ ఉపన్యాసాన్ని సంఘ అధ్యక్షులు అద్దంకి నాగేశ్వరరావు చేస్తూ హాజరైన సభ్యులకు , అతిథులకు స్వాగతం తెలియచేస్తూ ఐక్యంగా వుండాలని కోరారు . నగర అధ్యక్షులు గౌరోజు వసంత్ బాబు మాట్లాడుతూ సంగీయులు అంతా తమ తమ సహకారానికి అందించినందుకు వివిధ సంఘాల అధ్యక్షులకు నాయకులకు , శ్రమించి విజయవంతం చేసిన వారికి ధన్యవాదాలు తెలియచేసారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధి శ్రీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి రాష్ట్ర మంత్రివర్యులు తరపున శ్రీ తుంబూరి దయాకర్ రెడ్డి హాజరై వనసమా రాదనకు హాజరైన సభ్యులను చూసి హాజరై న విశ్వబ్రాహ్మణుల సంఖ్యను చూసి నగరం లో ఇంతమంది విశ్వబ్రాహ్మణులు ఉన్నారం టూ ఆశ్చర్యాన్ని వ్యక్తపరుస్తూ ఖమ్మం నగరంలో విశ్వబ్రాహ్మణుల కమ్యూనిటీ హాల్ నిమిత్తం స్థలాన్ని మంత్రి ద్వారా ఇప్పించేలా కృషి చేస్తానని అదేవిధంగా విశ్వబ్రాహ్మణ ఫెడరేషన్ ను విశ్వబ్రాహ్మణ ఫైనాన్స్ కార్పొరేషన్ గా ఏర్పాటుచేసి నిధులు కేటాయించేలా మంత్రిద్వారా ప్రయత్నిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నగర ప్రముఖులు రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం ఉపాధ్యక్షులు వెగ్గలం శ్రీనివాసరావు , ఇనుగుర్తి వెంకటేశ్వర్లు , జిల్లా ప్రధాన కార్యదర్శి పెందోట సోమేశ్వర చారి , కోశాధికారి వెగ్గలం వెంకటేశ్వర్లు , నగర ప్రధాన కార్యదర్శి దేశరాజు వెంకటేశ్వర్లు , కొమరగిరి రామాచారి,అర్చక పురోహిత సంఘ రాష్ట్ర అధ్యక్షులు రామడుగు నర్సింహాచారి , జిల్లా అధ్యక్షులు పరిపూర్ణ చారి , కన్నో సువర్ణ ప్రసాదు , బాణాల వీర బ్రహ్మాచారి , చెన్నోజు పుల్లయ్య , దోనూజు పాపయ్య చారి , శ్రీనివాస్ చారి , స్వర్ణకార సంఘం నగర అధ్యక్షులు కడలి పరబ్రహ్మాం బాణాల లక్ష్మణ్ , తుంపాల కృష్ణమోహన్ , నాగార్జునపు బ్రహ్మాం కాసాని బ్రహ్మాం , మామిళ్లపల్లి నాగేశ్వరరావు , కవయిత్రి బోగోజు సునంద తదితరులు పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో హాజరైన సభ్యుల పేర్లనమోదు కార్యక్రమం మామిళ్లపల్లి నాగేశ్వరరావు , శర్మ ఆధ్వర్యంలో జరిగినది . ఈ కార్యక్రమంలో పాల్గొన్న వివిధ పత్రిక విలేకరులకు ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు విశ్వనాథుల పాపాచారి,విజయగిరి సదా నందా చారి ధన్యవాదాలు తెలియజేశారు.

# విశ్వహిందూ పరిషత్ ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో భగవద్గీత శ్లోకాల కంఠస్థ పోటీలు




**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

గీతా జయంతి సందర్భంగా ఖమ్మంలో పాత బస్టాండ్ ఎదురుగా రిక్కా బజార్ స్కూల్ లో శ్రీ భగవద్గీత శ్లోకాల కంఠస్థ పోటీలు నిర్వహించడం జరిగింది . ఖమ్మం జిల్లా వ్యాప్తం గా వున్న దాదాపు 100 వివిధ కళాశాలలో పాఠశాలల విద్యార్థులు అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు . ఈ కార్యక్రమం లో గోమాత పూజ తదనంతరం బ్రాహ్మణ వేద పడితులుల ఆశీర్వాదం , భగవద్ గీత పోటీలు జరిగాయి . భగవద్ గీతా విశ్వం లోని సర్వ మనావళికి ఉపయగమైన గ్రంథం అని తెలుపుటయే మాసంకల్పం అని అన్నారు . ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర సంఘటన కార్యదర్శి శ్రీ గుమ్మల్ల సత్యం పాల్గొని సమాజంలో శాంతియుత జీవనం కోసం విద్యార్థులకు భగవద్గీత యొక్క సారాంశాన్ని భగవద్గీత శ్లోకాలను బాధ్యతగా తల్లిదండ్రులు , ఉపాధ్యాయులు విద్యార్థులకు నేర్పించాలని తద్వారా భగవద్గీత యొక్క సందేశాన్ని విద్యార్థులు అవగాహన చేసుకొని క్రమశిక్ష ణాయుతమైన జీవితాన్ని , ఉన్నత శ్రేణి కి వెళ్తారని , మంచి అలవాట్లు చేసుకుంటారని చెప్పారు.దేశంలో విశ్వహిందూ పరిషత్ స్థాపించి 60 సంవత్సరాల అయిన సందర్భంగా దేశంలో అన్నిచోట్ల షష్ట్యాబ్ది ఉత్సవాలు జరుగుతున్నాయని అన్నారు. ఈ సందర్భం గా పరిషత్ ఇన్ని సంవత్సరాలుగా మన సనాతన సంస్కృతీ సంప్రదాయాలను తెలిపే గ్రంథం శ్రీ మద్భగవద్గీత అని అన్నారు . హిందూ ధర్మ పరిరక్షణ , సనాతన ధర్మ రక్షణకు హిందువులంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు . విశ్వహిందూ పరిషత్ ఈ కార్యక్రమంలో విశ్వవ్యాప్తంగా శ్రీకృష్ణతత్వాన్ని , భగవద్గీతా ప్రాముఖ్యత గురుంచి ప్రచారం చేస్తున్నమని తెలియ చేశారు . ఈ కార్యక్రమము లో విశ్వ హిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు బోనాల రామ కృష్ణ , కార్యదర్శి కృష్ణ , కోశది కారి రవి , జిల్లా స్థాయి , మండల స్థాయి పరిషత్ కార్యకర్తలు , తిరుమల భక్తులు , ధార్మిక ఆధ్యాత్మిక సంస్థల సభ్యులు , ఇస్కాన్ సంస్థ సభ్యులు విశ్వహిందూ పరిషత్ మరియు దుర్గా వాహిని కార్యకర్తలు పాల్గొన్నారు.



# హెచ్.ఐ.వి. నిర్మూలనలో యువత పాత్ర కీలకం...

- జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. బి. కళావతి బాయి
- ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహణ

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఖమ్మం జిల్లాను హెచ్.ఐ.వి. రహిత జిల్లాగా నిర్మించడంలో యువత పాత్ర కీలకమని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా. బి. కళావతి బాయి అన్నారు. ఆదివారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి నుండి ఎస్.ఆర్. అండ్ బి.జి.ఎన్.ఆర్ కళాశాల వరకు నిర్వహించిన ర్యాలీలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్య అధికారిణి మాట్లాడుతూ, హెచ్.ఐ.వి. వ్యాధిగ్రస్తులు అందరూ మందులు క్రమం తప్పకుండా వాడుతూ, పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలని, ఆత్మస్థైర్యంతో అన్ని రంగాలలో రాణించాలని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అదనపు వైద్య, ఆరోగ్య శాఖాధికారి (ఎయిడ్స్ & లెప్రసీ) డా. డి. రామరావు మాట్లాడుతూ, ముఖ్యంగా యువత హెచ్ఐవి గురించి తెలుసుకొని హెచ్ఐవి బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.





ప్రతి ఒక్కరూ హెచ్ఐవి టెస్ట్ చేయించుకొని తమ యొక్క హెచ్ఐవి స్థితిని తెలుసుకోవాలని, ఈ సమస్య ఏ ఒక్కరిదో కాదని, ఇది సామాజిక అంశం అని, ప్రజలందరూ భాగస్వాములై గుర్తెరిగి అవగాహన కల్పించాలని కోరారు. ఒక్క వైద్య విభాగం ద్వారానే హెచ్.ఐ.వి. నిర్మూలన సాధ్యం కాదని, జిల్లాలో అన్ని శాఖలు కూడా తమ వంతు బాధ్యతగా హెచ్.ఐ.వి. పై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ముఖ్యంగా యువత హెచ్.ఐ.వి. పై పూర్తి అవగాహన కలిగి ఉంటేనే నిర్మూలన సాధ్యమని తెలిపారు. జిల్లా ప్రధాన ఆసుపత్రి ఇన్చార్జి సూపరింటెండెంట్ డా. కిరణ్ కుమార్ మాట్లాడుతూ, హెచ్ఐవి సోకిన తల్లి నుండి బిడ్డకు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, మందులు క్రమం తప్పకుండా తీసుకొని ఏ.ఆర్.టి. సిబ్బందిచే సలహాలను తీసుకొని జీవన ప్రమాణాన్ని పెంచుకోవాలని తెలియజేశారు. ఏ.ఆర్.టి. మెడికల్ ఆఫీసర్ డా. జయ కుమార్ మాట్లాడుతూ, హెచ్.ఐ.వి. తో జీవిస్తున్న ప్రతి ఒక్కరు క్రమం తప్పకుండా మందులు వాడాలని, ఏదైనా ఆరోగ్య సమస్యలు వస్తే సరైన సమయంలో సిబ్బందితో కలిసి వారి ఆరోగ్య సమస్యలను పరిష్కరించుకోవాలని తెలియజేశారు. అనంతరం డి.ఏ.పి.సి.యు. ఆధ్వర్యంలో జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన ఏ.ఆర్.టి. ఖమ్మం, జనవాణి, జాగృతి, అప్పా ప్లస్, వై.ఆర్.జి. కేర్ లింకు వర్కర్స్, క్రిస్టియన్ సర్వీసెస్ యూనిట్, సత్య సాయి సేవా సమితి స్వచ్ఛంద సంస్థ లకు అవార్డు లు ప్రధానం చేశారు. ర్యాలీ దారి పొడవునా పోలూరి రాము కళజాత బృందం ద్వారా హెచ్ఐవి పై అవగాహన కల్పించారు. ఈ ర్యాలీ లో మమతా నర్సింగ్ కళాశాల విద్యార్థినిలు, సిబ్బంది, శ్రీచైతన్య కళాశాల విద్యార్థులు, జాగృతి, జనవాణి, అప్పా ప్లస్, వై ఆర్.జి. కేర్ లింకు వర్కర్స్ స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు, డిస్ట్రిక్ట్ లీగల్ సెల్ అథారిటీ, ఆశ పాజిటివ్ పీపుల్ అసోసియేషన్ సిబ్బంది, డాక్టర్లు, నర్సింగ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ కార్యకర్త రామారావు మృతి

- పలువురి నివాళి

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**



సిపిఐ సీనియర్ కార్యకర్త తాళ్లూరి రామారావు (65) ఆదివారం మృతి చెందారు. -ఆయన గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడు తున్నారు. తల్లాడ మండలం పినపాక గ్రామానికి చెందిన తాళ్లూరి రామారావు బతుకు దెరువు కోసం ఖమ్మం వచ్చి టేకులపల్లిలోని లక్ష్మి నగర్ కాలనీలో - నివాసం ఉంటున్నారు. సిపిఐ నాయకులు నల్లమోతు పిచ్చయ్య అనుచరుడిగా రామారావు పార్టీ -నిర్వహించిన అనేక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. తుదిశ్వాస వరకు ఎర్ర జెండా నీడన జీవించారు. ఈ -ఏడాది కూడా సిపిఐ శత వసంతాల సందర్భంగా పార్టీ సభ్యునిగా చేరారు. రామారావుకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. మృతి వార్త తెలిసిన వెంటనే సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు రామారావు ఇంటికి వెళ్లి మృతదేహంపై అరుణపతాకాన్ని ఉంచి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. రామారావు మృతితో కమ్యూనిస్టు పార్టీ ఒక -నిబద్ధత కలిగిన కార్యకర్తను కోల్పోయిందన్నారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు మద్దోజు శ్రావణ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి శివనాయక్, ప్రజా సంఘాల నాయకులు స్వర్ణ రాయప్ప, నర్సింహారావు తదితరులున్నారు.

# కుల మతాలను వాడుకొని ప్రజలను విభజిస్తున్నారు

- కులమత కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు పాల్గొనటం నేరం
- మాస్ లైన్ జనబోజనాలలో వక్తలు
- జన భోజనాలో అంచనాకు మించి పాల్గొన్న ప్రజలు
- జన భోజనాలను అపురూపంగా ఆదరించిన ఖమ్మం ప్రజలు

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ప్రత్యామ్నాయ సంస్కృతి పెంపొందించేం దుకు సిపిఐ మాస్ లైన్ ఆధ్వర్యంలో ఆదివారం నాడు ఖమ్మంలో మలీదు జగన్ మామిడి తోటలో జరిగిన కుల మతాతీత జన భోజనాలను జయప్రదంగా నిర్వహిం చారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నా వక్తలు మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి %ా% రంగారావు విద్యావంతుల వేదిక నాయకులు అంబటి నాగయ్య మాజీ మావోయిస్టు జంపన్న స్వర్ణ అధ్యయన వేదిక బాధ్యులు స్వర్ణ భాస్కర్ మాట్లాడుతూ ఐక్యంగా ఉన్న ప్రజల మధ్య కుల మతాలు వైరుధ్యాలను పెంచి రాజకీయ పబ్బం పొందేందుకు కులమతాలను నిలబెట్టేందుకు ప్రయత్నాలు







జరుగుతున్నాయని దీనికి వ్యతిరేకంగా అశేష ప్రజానీకం ఐక్యంగా ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు. ప్రజలు చైతన్యమైతే పాలకు ల ఆటలు సాగవు కనుక ప్రజల మధ్య తప్పు డు చరిత్రను సాంస్కృతిని సమాజ సమాజం ఆమోదించని సనాతన ధర్మాలను పెంపొం దిస్తున్నారని వారు అన్నారు అన్నం మెతుకులపై కులాన్ని అంటించి రాజకీయ లబ్ది పొందేందుకు కుల భోజనాలను పెంపొందిస్తున్నారని వారు రాజ్యాంగం పై ప్రమాణం చేసిన ప్రజాప్రతినిధులు కులమత కార్యక్రమాలు ఎలా పాల్గొంటారు అని వారు ప్రశ్నించారు కులభోజనాలకు పోవడం ఘనంగా చాలామంది భావిస్తున్నారని ఆ బాబా జానికి వ్యతిరేకంగా ప్రజల్ని చైతన్య పరచాల్సిన బాధ్యత ప్రజాస్వామ్య వాదులపై ఉందని అన్నారు మనువాదం పెచ్చరుతున్న ఈ సమాజంలో ప్రజలు ఐక్యతను ప్రదర్శించాలని వక్తలు పిలుపునిచ్చారు ప్రత్యామ్నాయ సంస్కృతిని ప్రోత్సహించేందుకు ఖమ్మం ప్రజలు ఎప్పుడు సిద్ధంగా ఉంటారని వారి సందర్భంగా గుర్తు చేశారు. ప్రత్యామ్నాయ సంస్కృతికి తెలంగాణ ప్రజలు ఖమ్మం గుమ్మం వైపు చూస్తున్నారని ఈ సాంస్కృతిని మరింతగా ప్రోత్సహించేం దుకు ప్రయత్నించాలని వారు కోరారు. జన భోజనాల్లో క్రీడా పోటీలు నిర్వహించారు. మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా కళాకారులు ఆడి పాడిన రంజింప చేశారు. వక్తలు జన భోజనాలను ఇంత ఘనంగా నిర్వహించిన మాస్ లైన్ నాయకులని అభినందించారు

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గోకినపల్లి వెంకటేశ్వర్లు ఆవుల వెంకటేశ్వర్లు సివై పుల్లయ్య అశోక్ సిహెచ్ శిరోమణి ఝాన్సీ కొల్లేటి నాగేశ్వరరావు శోభ కే శ్రీనివాస్ తేజ రాకేష్ మంగతాయ్ లక్ష్మణ్ హనుమంతరావు ఆజాద్ వెంకటేష్ లక్ష్మణ్ బల్లెపల్లి వెంకటేశ్వర్లు ధరణి కృష్ణ లెనిన్ కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ



**చింతకాని, కెరటం న్యూస్**

రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు ఆర్థిక అండ్ విద్యుత్ అండ్ ప్రణాళిక శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్క సిఫారసు మేరకు మండల పరిధిలోని నాగులవంచ గ్రామానికి చెందిన కస్తూరి మసూదన్ రావుకు 16,500 నెల్లూరు శశికళకు 12 వేల రూపాయలు అనగా నీ రేణుకకు 6000 రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరు చెక్కులను మండల కాంగ్రెస్ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు కంభం వీరభద్రం అందజేసినారు ఈ కార్యక్రమంలో నాగులంచ రైల్వే కాలనీ గ్రామ శాఖ అధ్యక్షులు ఖంపెల్లి శేషగిరి మండల కాంగ్రెస్ నాయకులు ఆలస్యం బసవయ్య కాంగ్రెస్ నాయకులు ముత్తినేని వెంకటేశ్వరరావు ఎల్లంపల్లి చిన్న అప్పారావు నెల్లూరు రమేష్ గంటా బాబు యూత్ కాంగ్రెస్ నాయకులు ఆలస్యం శంకర్ తదితరులు పాల్గొన్నారు చెక్కులను అందుకున్న లబ్ధిదారులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారికి కృతజ్ఞతలు తెలియజేసినారు.